జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం 9 అక్టోబర్ 2026 పేజీలు : 8



## అధిక సాంద్రత పద్ధతితో పత్తి సాగుతో మెరుగైన దిగుబడులు...



# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి




**కమాన్ బజార్:** ఖమ్మం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలో సీపీఎం, సీపీఐ, ఆమ్ ఆద్మీ, తెలంగాణ జన సమితి తదితర పార్టీల ఆధ్వర్యంలో గురువారం నిరసన చేపట్టారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన రాజీనామా చేయాలని ఇండియా కూటమి పార్టీల నేతలు డిమాండ్ చేశారు. తొలుత ఖమ్మం పెవిలియన్ మైదానం నుంచి జడ్పీ సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నేతలు మాట్లాడుతూ.. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సర్ ప్రక్రియలో కేంద్రంలోని అధికార భాజపాకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు.



# భూ సమస్యలను పరిష్కరిస్తాం

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- భూ సమస్యల పరిష్కారానికి పాత రికార్డులు, ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులను సమగ్రంగా పరిశీలిస్తాం
- అభ్యంతరాలు, సందేహాల పై అక్టోబర్ 15 తారీఖు వరకు రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ
- సత్తుపల్లి మండలం నారాయణపురం సీలింగ్ భూముల సమస్యలపై నిర్వహించిన గ్రామ సభలో రైతుల సందేహాలను నివృత్తి చేసిన జిల్లా కలెక్టర్

**సత్తుపల్లి అక్టోబర్ 08(ప్రజా జ్యోతి)**

భూమి హక్కులకు సంబంధించి రైతులు పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకున్న సమస్యల పరిష్కారానికి పాత రికార్డులు, ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, నిజమైన హక్కుదారులకు న్యాయం

- మిగతా3లో

# రీ సర్వే పనులపై కలెక్టర్ ఆకస్మిక పరిశీలన



రఘునాథగూడెంలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన టీఎస్ దివాకర్, అజయ్ యాదవ్

# అంగన్వాడిలో బాలింతలకు అందుకున్న సేవలను వినియోగించుకోవాలి



**బోనకల్ , అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):**

అంగన్వాడీ లో బాలింతలకు అందుతున్న సేవలను వినియోగించుకోవాలని సిడిపిఓ కృష్ణ శ్రీ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక నందు గురువారం మండల స్థాయి పోషణ మహోత్సవాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో

- మిగతా3లో

## అంగన్వాడి లో బాలింతలకు అందుకున్న సేవలను వినియోగించుకోవాలి



-మొదటిపేజీ తరువాయి

ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రసన కార్యక్రమాన్ని సిడిపిఓ కృష్ణ శ్రీ ప్రారంభించారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాన్ని ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా చిన్నారులచే అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా అయిదుగురు గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించగా ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు చీరలను అందజేశారు. అనంతరం తల్లులు ,బాలింతలకు పిల్లలలో పోషకాహార అలవాట్లపై అవగాహన కల్పించారు. అనంతరం బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ చేతుల మీదుగా అన్న ప్రసన్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఓ కృష్ణ శ్రీ మాట్లాడుతూ... మండల పరిధిలోని అన్ని గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మహోత్సవాలను నిర్వహించామని తెలిపారు. మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పోషక ఆహారాన్ని క్రమము తప్పకుండా అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. బాలింతలకు పొందుతున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలను చిన్నారుల తల్లిదండ్రులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణకై కుటుంబాలలో అవగాహన పెంచేందుకు అంగన్వాడీ తప్పక కృషి చేయాలని అన్నారు. తొలుత కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ షేక్ షకీరా, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, ఎంపీడీవో రురావత్ రమాదేవి, బోనకల్ సర్పంచ్ బానోత్ జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ, ముష్టికుంట సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పంతంగి రమాదేవి, కొండ సుజాత, ఏఎన్ఎం సరస్వతి, వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు మిర్యాల రమాదేవి, శివ నాగేంద్రమ్మ, బానోతు ఉష, బంధం నిర్మల, తదితర గ్రామాల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## నానా పటేకర్ ఆకస్మిక మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గ్లాంతి

హైదరాబాద్ ప్రముఖ సినీ నటుడు, దర్శకుడు నానా పటేకర్ ఆకస్మిక మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్రగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. హిందీ, మరాఠీ సినిమాల్లో తన విలక్షణమైన నటన, శక్తివంతమైన సంభాషణా శైలి, సహజమైన అభినయంతో నానా పటేకర్ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. నటుడిగా మాత్రమే కాకుండా దర్శకుడిగా, రంగస్థల కళాకారుడిగా కూడా ఆయన సినీ రంగానికి విశిష్టమైన సేవలందించారని గుర్తుచేస్తూ నానా పటేకర్ మరణంతో భారతీయ సినీ ప్రపంచం ఒక విలక్షణమైన ప్రతిభను కోల్పోయిందని అన్నారు. నానా పటేకర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు, ప్రగాఢ సానుభూతిని, తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు.

# భూ సమస్యలను పరిష్కరిస్తాం...

-మొదటిపేజీ తరువాయి

జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్పష్టం చేశారు.

సత్తుపల్లి మండలం బేతుపల్లి రెవెన్యూ నారాయణపురం గ్రామంలో భూ రీ-సర్వే ప్రక్రియ, భూ సమస్యల పై రైతులకు అవగాహన కల్పించేందుకు గురువారం నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, రైతులతో ముఖాముఖిలో భాగంగా అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, నారాయణపురం గ్రామంలో భూ రీ-సర్వే ద్వారా క్షేత్రస్థాయిలో భూముల వాస్తవ పరిస్థితి, భూమిపై ఎవరు సాగులో ఉన్నారు, ఎంత విస్తీర్ణంలో ఉన్నారు తదితర వివరాలు స్పష్టంగా గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు.

గ్రామంలో గతంలో భూముల నమోదు, సీలింగ్ భూముల గుర్తింపు, పట్టా భూములకు సంబంధించిన రికార్డుల్లో వ్యత్యాసాలను పాత రెవెన్యూ రికార్డులు, పహాణీలు, క్షేత్రస్థాయి పరిస్థితులతో సమగ్రంగా పరిశీలించి పరిష్కరిస్తామని రైతులకు కలెక్టర్ స్పష్టం చేశారు.

బేతుపల్లి భూ రీ-సర్వేలో భాగంగా పలు బృందాల ద్వారా చేపట్టిన సర్వే ఆధారంగా మ్యాప్‌లను రూపొందిస్తున్నామని, అన్ని మ్యాప్‌లను సమన్వయం చేసి నారాయణపురం గ్రామానికి సంబంధించిన సమగ్ర మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూ యజమానికి వారి పేరుపై ఉన్న భూమి విస్తీర్ణం, సర్వేలో గుర్తించిన విస్తీర్ణం తదితర వివరాలతో నోటీసులు జారీ చేస్తామని అన్నారు. నోటీసులు అందుకున్న రైతులు తమ భూమి విస్తీర్ణం, హక్కులు లేదా రికార్డులకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు, సందేహాలు ఉంటే సంబంధిత ఆధారాలతో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని భూములకు సంబంధించి సుమారు 60 ఏళ్లకు పైగా ఉన్న పాత రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పాత పహాణీలు, సీలింగ్ భూములకు సంబంధించిన రికార్డులు, గతంలో జరిగిన భూ బదలాయింపులు, పట్టాలు, సాదాబైనామా తదితర వివరాలను పరిశీలించి భూమి హక్కులపై స్పష్టత తీసుకురానున్నట్లు తెలిపారు.

భూమి ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉందో క్షేత్రస్థాయి సర్వే ద్వారా గుర్తించగలిగామని, అయితే ఆ భూమి వారికి ఏ విధంగా సంక్రమించింది, ఎవరి నుంచి కొనుగోలు చేశారు, గతంలో ఎవరి పేరుపై నమోదై ఉంది వంటి వివరాలు రైతులు ఆధారాలతో తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు అందించే సమాచారాన్ని పాత రికార్డులతో అనుసంధానం చేసి భూమి హక్కులపై స్పష్టత తీసుకువస్తామని కలెక్టర్ తెలిపారు. భూ రికార్డుల్లో ఉన్న సమస్యల కారణంగా భూములను విక్రయించలేకపోతున్నామని పలువురు రైతులు తన దృష్టికి తీసుకువచ్చారని కలెక్టర్ తెలిపారు. ఇలాంటి సమస్యలు ఉన్న రైతులు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకుని తమ భూమి హక్కుకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని సూచించారు. తమకు భూమి ఎవరి నుంచి సంక్రమించింది, ఎప్పుడు కొనుగోలు చేశారు, గతంలో ఎవరి పేరుపై రికార్డుల్లో ఉంది తదితర వివరాలకు సంబంధించిన పత్రాలను అందిస్తే, అందుబాటులో ఉన్న పాత రికార్డులతో వాటిని పరిశీలించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూ రీ-సర్వేకు సంబంధించి సమస్యలు ఉన్న రైతుల నుంచి అక్టోబర్ 15 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. క్యాంపు నిర్వహిస్తున్న సమయంలో రైతులు ఎన్ని దరఖాస్తులు సమర్పించినా స్వీకరించి, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తామని అన్నారు. రైతులు అందించే దరఖాస్తులను సంబంధిత రికార్డులతో సరిపోల్చి పరిశీలించిన అనంతరం సమస్యకు సంబంధించిన వివరాలను రైతులకు తెలియజేస్తామని, పరిష్కరించిన అంశాల వివరాలను గ్రామపంచాయతీ తదితర ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూ రీ-సర్వే, రికార్డుల పరిశీలనలో ఎటువంటి పక్షపాతం ఉండదని, పారదర్శకంగా ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న రికార్డులు, ఆధారాలు, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి ఎవరికి న్యాయం ఉంటే వారి హక్కును గుర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రైతులు ఎటువంటి సమాచారాన్ని దాచకుండా తమ వద్ద ఉన్న పాత పత్రాలు, కొనుగోలు, వారసత్వం, భూ బదలాయింపులకు సంబంధించిన ఆధారాలను అధికారులకు అందించాలని కోరారు. రైతుల పూర్తి సహకారంతోనే భూ రికార్డుల్లో ఉన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించగలమని కలెక్టర్ పేర్కొన్నారు. భూ రీ-సర్వే అనంతరం గ్రామంలోని భూముల వాస్తవ పరిస్థితి, రికార్డులు, మ్యాప్‌లు, హక్కులకు సంబంధించిన వివరాలను సమగ్రంగా అనుసంధానం చేసి స్పష్టమైన రికార్డులు రూపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మండల ప్రత్యేక అధికారి ముజాహిద్, సత్తుపల్లి మండల తహసీల్దార్ సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ లు, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే పనులపై కలెక్టర్ ఆకస్మిక పరిశీలన

**కల్లూరు, అక్టోబర్ 8 : ప్రజా జ్యోతి** కల్లూరు మండలం లోని రఘునాథ గోడౌన్ గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను ఖమ్మం జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్ ఆకస్మికంగా పరిశీలించారు. సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఐఏఎస్ తో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో రీ సర్వే ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. రీ సర్వేలో భాగంగా చేపడుతున్న భూ కొలతలు సర్వే రికార్డుల పరిశీలన భూముల సరిహద్దుల నిర్ధారణ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. అనంతరం రైతులతో మాట్లాడిన కలెక్టర్ రీ సర్వే ప్రక్రియపై వారి అభిప్రాయాలు సమస్యలు అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు. రైతుల భూ వివరాల సక్రమంగా నమోదు అయ్యేలా రీసర్వే ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ రీ సర్వే పనుల పురోగతిని కలెక్టర్ కు వివరించారు రైతుల నుంచి వచ్చిన సమస్యలు అభ్యంతరాలను నిబంధనల మేరకు పరిశీలించే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సర్వే పనులను నిర్ణీత కాల



పరిమితులు కచ్చితంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు తహశీల్దార్ బ్రహ్మేశ్వర రావు, గ్రామ సర్పంచ్ కుక్క సుధా రాణి రాణా, వైస్ సర్పంచ్ కృష్ణవేణి రామకృష్ణారెడ్డి, గ్రామ నాయకులు వెంకటరెడ్డి, రెవిన్యూ సిబ్బంది, జి పి ఓ లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ఎ

నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి నెలవారీ తనిఖీ చేశారు.ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి,లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మోగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిప్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. తనిఖీ రిజిస్టర్లలో కలెక్టర్ సంతకం చేశారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు,డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.

## విచారణ చేపట్టిన ట్రైనీ కలెక్టర్ పరాస్ కుమార్, ఎస్డీసీ సదానందం.



**కారేపల్లి, అక్టోబర్ 08, ప్రజా జ్యోతి :** ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన రేకుల షెడ్లకు ఇంటి పన్ను రసీదులు సింగరేణి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇచ్చాడు అనే విషయమై గత పది రోజులుగా మండలంలో చర్చనీయాంశమైనది. ఈ విషయంపై పలు పత్రికలలో కూడా వార్తలు వచ్చాయి, ఈ విషయంపై గురువారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం సమగ్ర విచారణ చేపట్టారు.సింగరేణి జీపీ లో ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇంటి పన్ను రసీదులు ఇచ్చారు అని ఆరోపణలపై స్పందించిన జిల్లా కలెక్టర్ దివాకరా టీ.ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందంను విచారణాధికారిగా నియమించారు.క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి సమగ్ర విచారణ జరిపేందుకు ట్రైనీ కలెక్టర్ శ్రీ పరాస్ కుమార్, ఐ.ఏ.ఎస్.తో కలసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రేకుల ఇళ్లను పరిశీలించారు.ప్రభుత్వ భూమిలో ఎటువంటి పత్రాలు, అనుమతులు లేకుండా నిర్మించిన రేకుల షెడ్లకు కార్యదర్శి ఇచ్చిన ఇంటి పన్ను రసీదు ఇచ్చాడు అనే విషయం పై సమగ్ర విచారణ చేపట్టారు.విచారణ నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పిస్తామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎమ్మార్వో వి. వెంకటేశ్వర్లు, ఆర్ఐలు ఎండి అలీ అక్బర్, డి.జగదీష్, జిపిఓ. బంపర్, పంచాయతీ కార్యదర్శి జి. నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

# అధిక సాంద్రత పద్ధతితో పత్తి సాగుతో మెరుగైన దిగుబడులు...

### రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ శాఖ అధికారి నారెడ్డి సీతారాం రెడ్డి

**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి అక్టోబర్ 8:** పత్తి సాగులో ఆధునిక యాజమాన్య పద్ధతులను పాటిస్తూ అధిక సాంద్రత విధానాన్ని అవలంబిస్తే మెరుగైన దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని మండల వ్యవసాయాధికారి నారెడ్డి సీతారాం రెడ్డి తెలిపారు. తిమ్మక్కపేట గ్రామంలో గురువారం రాశి సీడ్స్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల పత్తి రైతులకు క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు నాగేశ్వరరావు పొలంలో అధిక సాంద్రత విధానంలో సాగు చేస్తున్న పత్తి పంటను రైతులకు ప్రత్యక్షంగా చూపించి, పంట సాగులో పాటించాల్సిన పద్ధతులను వివరించారు. ఈ సందర్భంగా సీతారాం రెడ్డి మాట్లాడుతూ పత్తి మొక్కల పెరుగుదల, పూత, కాయల అభివృద్ధిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పంట అవసరాలకు అనుగుణంగా యాజమాన్య చర్యలు చేపట్టాలని సూచించారు. పంట దశను బట్టి ఎరువులను సమతుల్యంగా వినియోగించాలని, నీటి యాజమాన్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పంటలో కలుపు మొక్కలు పోటీ పడకుండా సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పురుగులు, తెగుళ్ల ఉనికిని ప్రారంభ దశలోనే గుర్తించి, అవసరమైన సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. రైతులు



పంటను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని కోరారు. రైతులకు క్షేత్రస్థాయిలో పత్తి సాగు విధానం, మొక్కల పెరుగుదల, పంట యాజమాన్యంపై రాశి సీడ్స్ సిబ్బంది కూడా వివరించారు. కార్యక్రమంలో రాశి సీడ్స్ ప్రాంతీయ నిర్వాహకుడు పవన్‌కుమార్, రమేష్, రాంబాబు, రైతు నాగేశ్వరరావు, ప్రసాద్, సంస్థ పంపిణీదారులు వెంకటరమణ, సత్యనారాయణ, సూర్యా సీడ్స్ పునుకొల్లు ప్రతినిధి పృథ్వీతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే తల్లిబిడ్డలకు ఆరోగ్య పునాది

### కల్లూరు ఐసీడీఎస్ ప్రాజెక్టులో ఘనంగా ముగిసిన పోషణ మాసోత్సవాలు



**కల్లూరు అక్టోబర్ 8 ప్రజా జ్యోతి** కల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో నిర్వహించిన పోషణ మాసోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా గర్భిణులు బాలింతలు చిన్నారులకు పౌష్టికాహార ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. సామూహిక శ్రీమంతాలు అక్షరాభ్యాసాలు అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ గర్భిణులు బాలింతలు పిల్లలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు అందించే సాంప్రదాయ ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. రక్తహీనత నివారణకు ఆకుకూరలు కూరగాయలు ఇతర పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. కల్లూరు మండల నాయకుడు పసుమర్తి సీతాచంద్రరావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా చూడాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, వార్డు కౌన్సిలర్లు భూక్య రాంబాయి, ఉబ్బన రాంబాబు, గుండ్ల పుల్లారావు, యాస నాగమణి శ్రీకాంత్, మహమ్మద్ ఇస్మాయిల్, ఎస్డి రేష్మా ఇంతియాజ్, అంగన్వాడి సూపర్వైజర్లు ఉషారాణి, వెంకటమ్మ, జె. సుజాత హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది సులోచన, రాణి, అంగన్వాడీ టీచర్లు సిబ్బంది, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# మానసిక అనారోగ్యాన్ని అధిగమించాలి

## 10న వరల్డ్ మెంటల్ హెల్త్ డే : ప్రముఖ సైకాలజిస్ట్ లక్ష్మీ తాళ్లూరి






**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** మానసిక అనారోగ్యాన్ని అధిగమించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేయడం కోసం కృషి చేస్తున్నట్లు ప్రముఖ సైకాలిజస్ట్, లైఫ్ స్కిల్స్ కోచ్ లక్ష్మీ తాళ్లూరి పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈ నెల 10న శనివారం సాయంత్రం ఆరు గంటలకు ఖమ్మం లోని జెడ్పీ సమావేశం మందిరంలో వరల్డ్ మెంటల్ హెల్త్ డేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మీ తాళ్లూరి మాట్లాడుతూ వరల్డ్ మెంటల్ హెల్త్ డే కార్యక్రమంలో భాగంగా వంద పోస్టర్లతో గ్యాలరీ ఏర్పాటు చేస్తున్నామని, దీనిని మమత ఆసుపత్రికి చెందిన ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్, డాక్టర్ ఎస్.మంజుల ప్రారంభించనున్నారని తెలిపారు. ఇంకా కార్యక్రమానికి సూపరిండెంటెండ్ ఆఫ్ పోలీస్ రీజనల్ ఇంటిల్‌జెన్స్ ఆఫీసర్,ఖమ్మం రీజియున్ శ్రీరామోజు రమేష్, ప్రముఖ సైక్రియాటిస్ట్ డాక్టర్ సతీష్ బాబు, జైల్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఏ.శ్రీధర్, ప్రముఖ సైకాలజిస్ట్, సన్‌షైన్ స్కూల్ ఛైర్మన్ డాక్టర్ టి.సృజన్ కుమార్, పిజి కాలేజీ ప్రిన్సిపాల్, సైకాలజీ యోగాథెరపి డాక్టర్ టి.గోపి,సైకాలజిస్ట్ ఏ.నాగరాజు,ఎన్‌సిఎస్‌సి కో ఆర్డినేటర్,ఏపిఏఐ ఖమ్మం ప్రెసిడెంట్ ఇ.వెంకటేశ్వర్లు హాజరు కానున్నట్లు తెలిపారు.సమాజంలో ఎన్నో అమానుష, అసాంఘిక సంఘటనలు జరగడానికి కారణం మానసికంగా ఆరోగ్యంగా లేకపోవడమ్లనన్నారు.విలువలతో కూడిన వ్యక్తులతో కలిసి పని చేయడం వల్ల చాలా విషయాలు నేర్చుకోవచ్చునన్నారు. విద్యార్థి దశ నుండే వారి మెదళ్లలో చదువుతో పాటు మానసిక పరిపక్వత పెంపొందించడం చాలా అవసరమన్నారు. ఎన్నో రకైమెన మానసిక ఒత్తిళ్లు ఉదాహరణకు స్ట్రెస్, కోపం, ఎన్నో రకాల ఫోబియాలను అధిగమించడం ఈ కార్యకమం ముఖ్య ఉద్దేశమన్నారు. దీన్ని విజయువంతం చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో కార్యక్రమ కోఆర్డినేటర్ దాసరోజు శ్రీనివాస్, డాక్టర్ పవన్, డాక్టర్ రచన, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# పోషణతో ఆరోగ్యం.. ఆరోగ్యంతో బంగారు భవిష్యత్తు

## ఘనంగా ముగిసిన పోషణ వారోత్సవాలు: గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల పోషణపై విస్తృత అవగాహన







**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి అక్టోబర్ 8 :** గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన 9వ పోషణ వారోత్సవాల మండల స్థాయి ముగింపు కార్యక్రమాన్ని గురువారం దమ్మాయిగూడెం రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం ప్రాజెక్టు పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో నిర్వహించిన పోషణ వారోత్సవాలను తిరుమలాయపాలెం ప్రాజెక్టు పరిధిలోని ప్రతి విభాగంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు, కార్యకర్తలు ప్రణాళికాబద్ధంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లాలోని ఏడు ప్రాజెక్టుల్లో తిరుమలాయపాలెం ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో శ్రీమంతాలు, అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలు తదితర కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో కీలకమని ఆమె తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ సిబ్బంది వినియోగించే వివిధ సమాచార వ్యవస్థలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా బాలికలపై జరిగే అత్యాచారాలు, వేధింపులు, బాల్య వివాహాలు వంటి ఘటనలను గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ప్రమీల సూచించారు. బాలికల రక్షణ, ఆరోగ్యం, విద్యకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ముగింపు కార్యక్రమంలో శ్రీమంతం, అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులను ఘనంగా సత్కరించారు. పూలు, పండ్లు, పసుపు, కుంకుమ, గాజులతో పాటు నూతన వస్త్రాలను అందజేశారు. దీంతో రైతు వేదికలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ రకాల పౌష్టికాహార పదార్థాలు, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, పోషక విలువలు కలిగిన వంటకాలను ప్రదర్శించారు. వాటిలోని పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలను అంగన్వాడీ సిబ్బంది లబ్ధిదారులకు వివరించారు.పోషణ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించిన తిరుమలాయపాలెం ప్రాజెక్టు అధికారులు, సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలను జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల అభినందించారు.కార్యక్రమంలో దమ్మాయిగూడెం సర్పంచ్ వీరదాసు వినోద, ఉపసర్పంచ్ ఉన్నం రాజశేఖర్, సీడీపీఓ కవిత, సూపర్‌వైజర్లు ఎం. సావిత్రి, టీ. లక్ష్మి, టి. సావిత్రి, ఎం.డి. సాదియా, వైద్యాధికారి . వసుంధర మరియు అంగన్వాడీ ఉపాధ్యాయులు ఎస్. పద్మ, జి. మల్సురమ్మ, ఎం. నాగేంద్ర, డి. నాగమణి, ఆశా కార్యకర్తలు రజిని, పద్మకుమారి, ఇప్పల గీత, సాలె విజయరాణి, పదముత్తు స్వరూప, ఏఎన్‌ఎం ఉండేటి మణి, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు పై బీఆర్ఎస్ అవగాహన

## ప్రైవేటు విద్యాసంస్థల్లో యాజమాన్యాలు ఉపాధ్యాయులకు అవగాహన

**కల్లూరు అక్టోబర్ 8 ప్రజా జ్యోతి** రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటు నమోదు ప్రక్రియపై కల్లూరు పట్టణంలోని పాలు ప్రైవేటు విద్యాసంస్థల్లో బీఆర్ఎస్ నాయకులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు డాక్టర్ లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కల్లూరు లోని ప్రతిభ స్కూల్ మరియు కాలేజీ, సెంచరీ స్కూల్, లెమార్ స్కూల్, లిటిల్ ఫ్లవర్ స్కూల్, బాలాజీ హై స్కూల్, నవ్య జ్యోతి జూనియర్ కాలేజీ, తెలంగాణ గ్రామర్ స్కూల్ తదితర విద్యా సంస్థల యాజమాన్యాలు ఉపాధ్యాయులను కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు ఆవశ్యకతపై వివరించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ ఉమ్మడి ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని నాయకులు కోరారు. పట్టభద్రులు ఓటు నమోదుకు అవసరమైన ధ్రువ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని, పార్టీ తరఫున ఏజెంట్ల ద్వారా ఓటు నమోదుకు



సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. ఇస్మాయిల్ మేకల కృష్ణ ఉబ్బన వెంకటరత్నం సయ్యద్ రవూఫ్, కొరకొప్పు ప్రసాద్, షేక్ కమిలి, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మం పార్టీ పుల్లారావు, ఖమ్మంపాటి రమేష్, బానోతు బాలు, అజ్మీరాజమలయ్య, కాశిమళ్ళ పావనం, నారుమళ్ళ బాబురావు, ఇంతియాజ్, ఇర్ఫాన్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# చింతల హనుమంతుకు సిపిఐ నాయకుల ఘన నివాళి.

**కారేపల్లి, అక్టోబర్ 08, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన సిపిఐ నాయకుడు చింతల హనుమంతు ఇటీవల మృతి చెందగా గురువారం ఆయన దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి సిపిఐ నాయకులు హాజరై , హనుమంతు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ,జిల్లా సహాయ కార్యదర్శి జితేందర్ రెడ్డి, జిల్లా మహిళా సంఘం నాయకురాలు ఏపూరి లతా దేవి , సీతామాలక్ష్మి, వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రబాబు, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు పుచ్చకాయల శ్రీనివాసరావు, తురక మల్లేష్, ఉంగరాల సుధాకర్ ,రామస్వామి, ధనరాజ్ ,నరసయ్య, సావిత్రి



,సుధాకర్ ,ఎండి రియాజ్ ,తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# వరి పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య

**పాలేరు ఆర్.సీ అక్టోబర్ 8 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలోని చేగొమ్మ, నరసింహులగూడెం , గోపాలరావుపేట గ్రామాలలో వరి పంటను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ బరిలో ప్రస్తుత పరిస్థితుల్లో ఆశిస్తున్నటువంటి చీడపీడలు మొగి పురుగు, కంకి నల్లి మరియు బ్యాక్టీరియా ఎండాకు తెగులు వంటి చీడపీడలను సకాలంలో



గుర్తించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ యాసంగిలో వరికి ప్రత్యామ్నాయంగా అపరాలు ,నూనె గింజలు, కూరగాయలు వంటి పంటలను వేసుకోవాలని సూచించారు. యాసంగిలో ఎల్నినో ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుందని భూగర్భ జలాలు మరింతగా తగ్గుతాయని కావున రైతులు తదనుగుణంగా పంటలను మార్పు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా పెసర విత్తనాలు సబ్సిడీలో అందుబాటులో ఉన్నాయని రైతులు మీ అవకాశాన్ని వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి వ్యవసాయ విస్తరణ అధికారులు రవికుమార్, జానీ బాబా, రవీందర్ రైతులు పాల్గొన్నారు.

# సర్ పేరుతో ఓట్ల తొలగింపు కు కుట్ర.

**వామపక్ష నేతలపై లాఠీ చార్జీ సీపీఐ(ఎం) ఖండన.**

**కారేపల్లి, అక్టోబర్ 08, ప్రజా జ్యోతి :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో ఓట్ల తొలగింపుకు కుట్రకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ



సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. గురువారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓట్ల చోరీకి వ్యతిరేకంగా జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు, యువతీ యువకులపై లాఠీచార్జి చేయడం, అక్రమ అరెస్టులకు పాల్పడటం దారుణమన్నారు. ఎన్నికల కమిషన్ అధికార బీజేపీకి ఏజెంట్గా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో తొలగించిన లక్షలాది ఓట్లను తిరిగి జాబితాలో చేర్చాలన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై ఎన్నికల కమిషన్ సమాధానం చెప్పాలని, దానికి బాధ్యత వహిస్తూ ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు శాంతియుతంగా నిరసన తెలిపే వారిపై లాఠీచార్జి, అరెస్టులను చేయటం అవివేకమని వాటిని తక్షణమే నిలిపివేయాలని కోరారు.

# పౌష్టికాహారం ఆరోగ్యదాయకం.

# సర్పంచ్ మోతి వీరస్వామి.



**కారేపల్లి, అక్టోబర్ 08, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని రేగులగూడెం గ్రామపంచాయతీ అనంతారం గ్రామంలో జాతీయ తొమ్మిదవ పోషణ మాసం సందర్భంగా గురువారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ వీసం మోతి వీరస్వామి, ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ హాజరైనారు . ఈ సందర్భంగా సర్పంచ్ వీసం మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యము పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పోషకాహారం, ఆరోగ్య సేవలను ప్రజలు క్రమం తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ దేవేంద్ర, పంచాయతీ కార్యదర్శి ఈసం రవికుమార్, టీచర్లు పాపమ్మ, ఈశ్వరి కుమారి, సీత, ఏఎన్ఎం రాధ, ఆశా కార్యకర్త రాంబాయి, వార్డు సభ్యులు, గర్భిణులు, చిన్నారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే తొలగించాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు**




**బోనకల్, అక్టోబర్ 8(ప్రజా జ్యోతి):** ప్రజాస్వామ్యానికి తూట్లు పడుతున్న కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమారు ను వెంటనే తొలగించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకొనుటకు ప్రతిపక్షాల ఓట్లను తొలగించి మోడీ అమిత్వాలు చేస్తున్న కుట్రలను దేశంలోని ప్రజలందరూ గమనించి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలి.ఓట్ల తొలగింపు అనే ప్రక్రియను తీసుకొచ్చి రాష్ట్రాల్లో అక్రమంగా ఓట్లనుతొలగిస్తూ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పాగా వేసేందుకు ఆర్ఎస్ఎస్ మోడీ అమిత్ షా లు కేంద్ర ఎన్నికల కమిషన్ ను వారి గుప్పెట్లో ఉంచుకొని కేంద్రం చేస్తున్న కుట్రలను ప్రజాస్వామ్యవాదులు గమనించి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు శాంతియుతంగా నిరసనచేస్తున్న భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లనుఅక్రమ అరెస్టులను నిరసిస్తూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో గురువారం నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమం లో బోనకల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు. రావినూతల సర్పంచ్ భూక్య బద్రు నాయక్. బోనకల్ మండల క్లస్టర్ ఇన్చార్జులు మారుపల్లి ప్రేమ కుమార్. ఎర్రం శెట్టి సుబ్బారావు, కందుల పాపారావు, బోనకల్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ అరెస్టులు అప్రజాస్వామికం

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మంకెన వాసు**



**పాలేరు ఆర్.సీ ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి** ఓట్ల చోరీ,ఎన్నికల అక్రమాలపై ప్రశ్నిస్తున్న రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, అరెస్టులను కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మంకెన వాసుతీవ్రంగా ఖండించారు. అరెస్టులు,లాఠీచార్జీలు,కేసులతో ఓట్ల చోరీపై కాంగ్రెస్ పోరాటాన్ని ఆపలేరు స్పష్టం చేశారు..ప్రజల ఓటు హక్కు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని తెలిపారు..సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తన తప్పిదాలకు బాధ్యత వహించి రాజీనామా చేసే వరకు కాంగ్రెస్ పోరాటం ఆగదని అన్నారు.

# టీబీ రహిత గ్రామపంచాయతీగా రుకి తండా

## అవార్డు అందుకున్న గ్రామ సర్పంచ్ రమాదేవి




**కామేపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 8** టీబీ రహిత గ్రామ పంచాయతీగా కామేపల్లి మండలంలోని వృత్తి తండా గ్రామపంచాయతీ ఎన్నికైనది ఈ సందర్భంగా టీబీ ముక్త భారత అభయన్ జోష్ టీం లంచ్ ఈవెంట్లో పాల్గొన్న సర్పంచ్ అవార్డును జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ నివేదిత డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వేణు చేతులమీదుగా గురువారం సర్పంచ్ రమాదేవి ఈ అవార్డును అందుకున్నారు ఈ సందర్భంగా జిల్లా టీబీ నివారణ అధికారి మాట్లాడుతూ టీబీ రహిత దేశంగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం టీబీ ముక్త భారత్ అభియాన్ ఫ్లాగ్ సిప్ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. 2030 కంటే ముందే దేశంలో టీబీ నీ పూర్తిగా నియంత్రించాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు గ్రామాల్లో టీబీ కేసులు పూర్తిగా తగ్గుముఖం పట్టాయని ఎలాంటి లక్షణాలున్న తమకు సమాచారం ఇవ్వాలని ఆమె సూచించారు ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఉన్న అన్ని గ్రామాల్లో ప్రజలను చైతన్యపరిచి అన్ని రకాల వ్యాధులకు దూరంగా ఉండేటట్లు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు ప్రజలకు విద్య వైద్యం సకాలంలో అందించడానికి సాయశక్తుల ప్రయత్నిస్తున్నానని పేర్కొన్నారు

# మోటార్లకు కెపాసిటర్ల ఏర్పాటుపై వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలి

## ప్రజా బాటలో ఖమ్మం డివిజన్ విద్యుత్ ఆపరేషన్ డి ఈ రామారావు




**ప్రజా జ్యోతి అక్టోబర్ 8** కామేపల్లి మోటార్లకు కెపాసిటర్లను ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని ఖమ్మం డివిజన్ విద్యుత్ ఆపరేషన్ రామారావు పిలుపునిచ్చారు గురువారం కొత్త లింగాల సెక్షన్ పరిధిలోని బర్లాగూడెం గోవింద్ రాల గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో కొత్త లింగాల సెక్షన్స్ సిబ్బంది రైతులు వినియోగదారులు పాల్గొన్నారు. మోటార్లు కు సరైన సామర్థ్యం కలిగిన కెపాసిటర్లు ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా పవర్ ఫ్యాక్టర్ మరుగుపడటంతో పాటు విద్యుత్ వినియోగ సామర్థ్యం పెరుగుతుందని వోల్టేజ్ సమస్యలను తగ్గించేందుకు ఇది దోహదపడుతుందని ఆయన వివరించారు. కొత్త లింగాల సెక్షన్ లో పొలిమేకల్ 33 / 11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి బండిపాడు ఫీడర్ లో ఒక లైన్ కెపాసిటరు బ్యాంక్ ను ఏర్పాటు చేశారు. కెపాసిటర్ బ్యాంక్ ఏర్పాటు అనంతరం పీడర్ పై లోడ్ 96 యాంపియర్ల నుంచి 75 ఎంపైర్ల కు తగ్గింది కొత్త లింగాల సబ్ స్టేషన్ లోడు పరిస్థితిని నిరంతరం పరీక్షిస్తూ విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరిచేందుకు అవసరమైన సాంకేతిక చర్యలను చేయబడుతున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు వినియోగదారులు తమ మోటార్లకు తగిన కెపాసిటర్లను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకుని విద్యుత్తును సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కొత్త లింగాల సబ్ స్టేషన్ ఏ ఈ ఎన్ శ్రీనివాసులు లైన్ ఇన్స్పెక్టర్ మీ మధు అసిస్టెంట్ హెచ్ బద్రు పలువురు రైతులు వినియోగదారులు పాల్గొన్నారు

## బ్యూటీషియన్ శిరీషకు జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి




**మధిర ప్రజా జ్యోతి** మధిరకు చెందిన బ్యూటీషియన్ చీదిరాల శిరీష జాతీయ స్థాయి బ్రైడల్ మేకప్ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించారు. హైదరాబాద్‌లో ఈ నెల 6న హెయిర్ అండ్ బ్యూటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో దేశవ్యాప్తంగా 300 మందికి పైగా బ్యూటీషియన్లు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా మధిర మండలం సిరిపురం గ్రామానికి చెందిన శిరీష ప్రథమ స్థానంలో నిలిచారు. గత ఏడాది జరిగిన పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించిన ఆమె, ఈ ఏడాది ప్రథమ బహుమతి సాధించడం విశేషం. ఏఐబీహెచ్ఏ అధ్యక్షురాలు హమీదా రసూల్ శిరీషకు షీల్డ్, ధ్రువపత్రం, మేకప్ కిట్‌ను అందజేశారు. మధిరలోని ఆర్వీ కాంప్లెక్స్‌లో సిరి బ్యూటీ పార్లర్ నిర్వహిస్తూ జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన శిరీషను పలువురు ప్రముఖులు అభినందించారు.

### స్వయం సహాయక సంఘాల ప్రగతి, వివిధ సంక్షేమ పథకాల లక్ష్యాలను

# నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

## మెప్మా అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలు, స్వయం సహాయక సంఘాల పురోగతిపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత కాలపరిమితిలోగా వంద శాతం సాధించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మెప్మా ఆధ్వర్యంలో నిర్దేశిత లక్ష్యాలను నిర్దేశిత సమయంలో పూర్తి చెయ్యాలన్నారు. జిల్లాలో 1,420 స్వయం సహాయక సంఘాలకు రూ. 22,339.60 లక్షల బ్యాంక్ లింకేజీ రుణాల పంపిణీ లక్ష్యంగా పెట్టుకోగా,ఇప్పటివరకు 726 సంఘాలకు రూ. 10,771.35 లక్షల రుణాలు అందించినట్లు తెలిపారు.మిగిలిన లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలని, అలాగే పంపిణీ చేసిన రుణాల రికవరీ వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.జిల్లాలో 564 క్రొత్త స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు లక్ష్యం కాగా,ఇప్పటివరకు కేవలం 58 సంఘాలు మాత్రమే ఏర్పాటయ్యాయని, నూతన సంఘాల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసి లక్ష్యాన్ని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద 307 వ్యక్తిగత యూనిట్లు, 114 గ్రూప్ యూనిట్లకు గాను రూ.1,393.10 లక్షల వ్యయంతో సాధించిన ప్రగతిని సమీక్షించారు. మిగిలిన యూనిట్లను త్వరగా గ్రౌండింగ్ చేయాలని సూచించారు. ఉల్లాస్ కార్యక్రమం కింద జిల్లాలో గుర్తించిన 4,395 మంది నిరక్షరాస్యులను త్వరితగతిన అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందడుగు వేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సంబంధించి యూనిఫాంల కుట్టు పనులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేసి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులకు సమయానికి అందజేయాలని ఆదేశించారు. వీధి వ్యాపారులకు కేటాయించిన రుణాల మంజూరు లక్ష్యాలను వంద శాతం పూర్తి చేసి, వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు.అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ జరుపుతూ, ప్రతి పథకం యొక్క లక్ష్య సాధనకు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ దివాకర టి ఎస్ ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో మెప్మా పీడీ నళిని, డిఎంసి సుజాత,ఏడిఎంసి వెంకటేశ్వర రావు,టీఎంసి సుజాత, సివో లు,తదితరులు పాల్గొన్నారు.

## అటవీవన్యప్రాణుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకం

**అక్రమ ఆక్రమణలకు అడ్డుకట్ట.**

**ములుగు** : అటవీ, వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులు చురుకైన భాగస్వామ్యం కావాలని అటవీశాఖ అధికారులు పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే అడవులను, వన్యప్రాణులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ములుగు జిల్లా విస్తారమైన అటవీ ప్రాంతానికి ప్రసిద్ధి చెందిందని, జిల్లాలో సుమారు 87 శాతం మేర అటవీ ప్రాంతం ఉన్న నేపథ్యంలో ములుగును అడవుల జిల్లాగా పిలవడం సముచితమని అధికారులు తెలిపారు. అడవుల కారణంగానే ఈ ప్రాంతంలో ప్రకృతి సమతుల్యత, వర్షపాతం, సహజ సౌందర్యం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.అటవీ సంపద, సహజవనరులు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిన ప్రాంతంగా ఏటూరునాగారం ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. గిరిజన కుంభమేళా, పర్యాటక ప్రాంతాలు, వన్యప్రాణుల అభయారణ్యాలు, సహజ సౌందర్యం కారణంగా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తున్నారని పేర్కొన్నారు.అక్రమ

అటవీ ఆక్రమణలపై చర్యలుగత కొంతకాలంగా అటవీ ప్రాంతాల్లో జరిగిన అక్రమ ఆక్రమణలను గుర్తించి అటవీశాఖ చర్యలు చేపట్టిందని అధికారులు తెలిపారు. సుమారు 20,050 హెక్టార్ల మేర నష్టపోయిన అటవీ భూములను తిరిగి అటవీశాఖ ఆధీనంలోకి తీసుకునే చర్యలు చేపట్టినట్లు వివరించారు.అటవీ భూముల సంరక్షణలో భాగంగా కందకాలు తవ్వడం, రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని, రానున్న కాలంలో సుమారు 650 హెక్టార్లలో అటవీకరణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అడవులు క్రమంగా వెనక్కి వెళ్లకుండా వాటి విస్తీర్ణాన్ని పెంచే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.వేటగాళ్ల నుంచి రక్షకులుగా మార్పువన్యప్రాణులను వేటాడటం నేరమనే విషయంపై స్థానిక ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. వేటకు ఉపయోగించే పరికరాలు, పనిముట్లను స్వాధీనం చేసుకునే చర్యలతో పాటు వేటగాళ్లకు అవగాహన కల్పించి వారిని వన్యప్రాణుల సంరక్షకులుగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు.గత సంవత్సరంతో పోలిస్తే వేటకు సంబంధించిన పరికరాలు గణనీయంగా తగ్గాయని, దీనికి ప్రజలు, మీడియా అందించిన సహకారం ప్రధాన కారణమని అధికారులు పేర్కొన్నారు. రానున్న వన్యప్రాణుల వారోత్సవాల నాటికి వేటకు సంబంధించిన పరికరాలు పూర్తిగా కనిపించని స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

## కోటి ఆదినారాయణ కు నివాళు లర్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం



**మధిర ప్రజా జ్యోతి** టీచర్స్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్లూరి హరీష్ బాబు తాత కోటి ఆదినారాయణ వృద్ధాప్యంతో ఇటీవల మృతి చెందారు. గురువారం నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోటి ఆదినారాయణ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యదేవర కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో జల్ల జనార్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా ‘సేవా సంకల్ప అభియాన్’

**కోదాడ** : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ×‘సేవా సంకల్ప అభియాన్’×లో భాగంగా కోదాడలో పలు సేవా కార్యక్ర మాలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.జల్ల జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రక్తదాన శిబిరంతో పాటు వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. అలాగే ఆజాద్‌నగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్‌లో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి, సేవా భావం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోదీ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజంలోని అన్ని వర్గాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, దేశభక్తి, సామాజిక చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.ప్రజా సంక్షేమం, సేవా భావం, దేశ అభివృద్ధి లక్ష్యంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనార్దన్ రావు, ఏపూరి సత్యరాజు, కొదుమూరి ప్రవీణ్, రానా బోత్ వెంకటరెడ్డి , గుమ్మడవెల్లి సోమయ్య, బాణాల సాయి శర్మ, విడతల శంకర్, బుర్ర నవీన్, శ్రీ చైతన్య యాజమాన్యం కోడూరు అనిల్ కుమార్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.